క్లుప్తంగా


రామయ్య సేవలో ఎమ్మెల్సీ అద్దంకి



స్వామివారి సేవలో అద్దంకి దయాకర్

భద్రాచలంటౌన్: భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి దేవస్థానంలో ఎమ్మెల్సీ, కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ కుటుంబ సమేతంగా ఆదివారం స్వామివారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలకగా ఆయన కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు ఆయనను శాలువాతో సత్కరించి స్వామివారి జ్ఞాపికతో పాటు ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పీఆర్‌ఓ సాయిబాబు, అర్చకులు, మాలమహానాడు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు తాటి చెట్లు దగ్ధం



మంటలార్పుతున్న అగ్నిమాపక అధికారులు

పినపాక: ప్రమాదవశాత్తు తాటి చెట్లు దగ్ధమైన ఘటన మండలపరిధిలోని బయ్యారం క్రాస్‌రోడ్డు సమీపంలో ఉప్పాక బ్రిడ్జి వద్ద ఆదివారం చోటుచేసుకుంది. ఈ మేరకు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పాక బ్రిడ్జి సమీపంలో ప్రమాదవశాత్తు తాటి చెట్లకు నిప్పంటుకుంది. గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక అధికారులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక అధికారులు మంటలార్పారు. రోడ్డు ప్రక్కనే ఉండడంతో ప్రయాణికులు కొంత భయభ్రాంతులకు గురయ్యారు.

అశ్వారావుపేటలో భారీ వర్షం

అశ్వారావుపేటరూరల్: నైరుతి రుతుపవనాల ప్రభావం కారణంగా అశ్వారావుపేటతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. మధ్యాహ్న సమయం నుంచి వాతావరణం చల్లబడి ఉండగా, ఒక్కసారిగా వర్షం పడింది. భారీ వర్షంతో కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం రాశులపై రైతులు పట్టాలు కప్పారు. వర్షంతో అన్నదాతల్లో ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే ధాన్యం తేమ శాతం లేక కొనుగోలు కేంద్రాల్లోనే నిల్వలు పేరుకుపోగా, తాజాగా సరిపడ తేమ శాతం కోసం మరికొన్ని రోజులు ఆరబెట్టాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు.

వ్యాధిని నిర్ధారించే పరీక్ష కేంద్రాల (ల్యాబ్) నిర్వహణ భద్రాచలంలో అస్తవ్యస్తంగా ఉంది. క్వాలిటీ పేరుతో బయట ల్యాబ్‌ల్లో చేయించుకున్న వివిధ రకాల పరీక్షలను మరోసారి వారి ఆస్పత్రిలో చేయించుకోవాలని పట్టుబట్టి చేయిస్తున్నారు. ఇలాంటి ఘటనలు హైదరాబాద్ లాంటి నగరాల్లో పెద్ద ఆస్పత్రుల్లో మాత్రమే చూస్తుంటాం.. కానీ ఈ వ్యవహారం ఏజెన్సీ ప్రాంతానికి కూడా పాకింది. కొన్ని ఆస్పత్రుల్లో వైద్యులే అర్హత లేని టెక్నీషియన్లను ఏర్పాటు చేసుకుని ల్యాబ్‌లు నిర్వహిస్తుండడం చర్చనీయాంశంగా మారుతోంది. భద్రాచలం పట్టణంతో పాటు పరిసర ప్రాంతాలలో ఈ తతంగం ఏళ్ల తరబడి కొనసాగుతున్నా వైద్యారోగ్యశాఖ అధికారులు పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది.

– భద్రాచలంఅర్బన్



దేవుడా.. ఇదేం పరీక్ష?

భద్రాచలంలో అస్తవ్యస్తంగా ల్యాబ్‌ల నిర్వహణ

- రోగుల బలహీనతతో అడ్డగోలుగా ఫైసల వసూళ్లు
- అర్హత లేని టెక్నీషియన్లతో వ్యాపారం
- వైద్యారోగ్యశాఖ తనిఖీలు శూన్యం



భద్రాచలం ఏరియా ఆస్పత్రి ఆవరణలో మినీ టీ-హబ్ ఏర్పాటు కానున్న ప్రదేశం

అనుమతులు లేవు.. ఇళ్లలోనే ల్యాబ్‌లు..

పట్టణంలో ల్యాబ్‌లు, డయాగ్నోస్టిక్ సెంటర్లు రోజురోజుకూ పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. పట్టణంలో ఉన్న ప్రైవేట్ ఆస్పత్రులకు అనుబంధంగా ల్యాబ్‌ల్లో అసిస్టెంట్లుగా కొన్నేళ్లు పనిచేసి అనుభవం వచ్చిందని సొంత పరిజ్ఞానంతో సొంతంగా ల్యాబ్‌లు ఏర్పాటు చేసుకుని ఆర్‌ఎంపీలు, పీఎంపీలు, ఇతర ఆస్పత్రుల డాక్టర్లతో కుమ్మక్కై రక్త నామూనాలను సేకరించి పరీక్షలు చేస్తున్నారు. పట్టణంలోని రాజుపేట కాలనీలో ఓ ప్రైవేట్ ల్యాబ్ టెక్నీషియన్ తన ఇంట్లోనే అన్ని రక్తపరీక్షలు చేస్తున్నాడు. ఇదే విధంగా పట్టణంలోని వెంకటేశ్వర కాలనీలో ఓ వ్యక్తి తన ఇంట్లోనే నిబంధనలకు విరుద్ధంగా రక్తపరీక్షలు నిర్వహిస్తున్నాడు. ఇదిలా ఉండగా భద్రాచలంలో ఉన్న అన్ని ప్రైవేట్ ఆస్పత్రుల ల్యాబ్‌లకు సంబంధించి కొన్ని వాటికి రెన్యువల్ చేయించకుండానే వాటిని నిర్వహిస్తున్నట్లు సమాచారం. డయాగ్నోస్టిక్ సెంటర్లు పాథాలజీ చదివిన వారి పర్యవేక్షణలో నిర్వహించాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా కొన్ని సెంటర్లు నడుస్తున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ల్యాబ్‌లో ఎంఎల్‌టీ పూర్తి చేసిన వారు ఉండకుండా చాలా కేంద్రాల్లో అనర్హులే ఉన్నారని విమర్శలున్నాయి.

కనిపించని రేట్ల జాబితా..

నిబంధనల ప్రకారం ప్రతీ ప్రైవేట్ ఆస్పత్రిలో క్లీనికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ ప్రకారం ఫీజులు, ల్యాబ్‌లకు సంబంధించిన రేట్లు ఉండాలి. కానీ, ఎక్కడా కన్పించవు. వారు అడిగినంత ఇవ్వాల్సిందే. వర్షాకాలం ప్రారంభమయ్యే సమయం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశంతో వైద్యం వ్యాపారంగా సాగే అవకాశం ఉంది. భద్రాచలంలో కొత్తగా ఏర్పాటైన ప్రైవేట్ ఆస్పత్రుల వారు పలువురు ఆర్‌ఎంపీలను మచ్చిక చేసుకుని కమీషన్లు ఇస్తూ తమ ఆస్పత్రికే రోగులను తీసుకురావాలంటూ వ్యాపారం సాగిస్తున్నట్లు తీవ్రమైన ఆరోపణలున్నాయి.

దృష్టి సారించని వైద్యారోగ్యశాఖ..

ప్రైవేట్ ఆస్పత్రుల్లో కనీస సౌకర్యాలు, వైద్యసేవలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన ఆరోగ్య శాఖ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం అనుమానాలకు తావిస్తోంది. తూతూ మంత్రంగానే తనిఖీ నిర్వహించడం, నిబంధనలు పాటించకున్నా చర్యలు తీసుకోకపోవడం చర్చనీయాంశంగా మారుతోంది. ఆస్పత్రి లైసెన్స్ నుంచి మొదలు ల్యాబ్‌లు, డయాగ్నోస్టిక్‌ల వరకు తనిఖీ చేయాల్సి ఉన్నా అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత వైద్యారోగ్య శాఖ అధికారులు విస్తృత తనిఖీ నిర్వహించి ఇటువంటి అనధికారిక ల్యాబ్‌లను సీజ్ చేయాలి. ఉన్నతాధికారులు దృష్టి సారించి సంబంధిత ప్రైవేట్ ఆస్పత్రుల నిర్వహణపై దృష్టి సారిస్తే ఈ దోపిడీ నుంచి బయటపడతామని ప్రజలు కోరుతున్నారు.

టీ హబ్ ఏర్పాటయితే పరిష్కారం

భద్రాచలంలో రెండేళ్లుగా మినీ టీ హబ్ ఏర్పాటు చేస్తున్నట్లుగా సంబంధిత అధికారులు చెబుతూ కాలాన్ని వెళ్లదీస్తున్నారు తప్ప అందుకు సంబంధించిన అడుగులు మాత్రం ముందుకుపడటం లేదు. టీహబ్ ను ఏర్పాటు చేస్తే రోగులకు 134 రకాల వైద్య పరీక్షలు చేసే అవకాశం ఉంది. కాగా ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో భద్రాచలం ఏరియా ఆస్పత్రి ఆవరణలో క్యాంటీన్ ప్రాంతాన్ని సందర్శించిన వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సదరు స్థలానికి కొద్దిపాటి మరమ్మతులు చేస్తే ఇప్పటికే సదరు బిల్డింగ్‌లో ఉన్న షెడ్లను వినియోగంలోకి తీసురానున్నారు.

తనిఖీ చేసి చర్యలు తీసుకుంటాం..



ప్రైవేట్ ఆస్పత్రుల్లో క్లీనికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ ప్రకారం బోర్డులు ఏర్పాటు చేయాలి. అనుసంధానమైన ల్యాబ్‌లకు అనుమతులు ఉన్నప్పటికీ, వాటిలో కూడా అర్హత కలిగిన టెక్నీషియన్లను మాత్రమే నియమించాలి. తనిఖీలు చేపట్టిన సమయంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. అనుమతులు లేకుండా ల్యాబ్‌లు నిర్వహిస్తున్నట్లు ఇప్పటి వరకు మా దృష్టికి రాలేదు. ప్రభుత్వం నిర్దేశించిన ధరల ప్రకారమే ఫీజులు తీసుకోవాలి.

– చైతన్య, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ, భద్రాచలం

వ్యవసాయ రంగాన్ని ఆదుకోవాలి



మాట్లాడుతున్న చంద్ర అరుణ

దమ్మపేట: దేశంలో సంక్షోభంలో ఉన్న వ్యవసాయ రంగాన్ని ఆదుకోవాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో పార్టీ అనుబంధ అఖిల భారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి రైతు సంఘం సమావేశంలో వి.ప్రభాకర్‌తో కలిసి మాట్లాడారు. దేశంలో వ్యవసాయ రంగాన్ని కార్పొరేటీకరణ చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. రైతులకు ఉచిత విత్తనాలు, ఎరువులతో పాటుగా పంటకు మద్దతు ధరను కల్పించాలని డిమాండ్ చేశారు. కల్తీ విత్తనాలు, ఎరువులను నిరోధించే దిశగా అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుని, ప్రకృతి విపత్తుల కారణంగా పంట నష్టం జరిగిన రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుర్రా వెంకన్న, కల్లూరి కిషోర్, ముద్దా భిక్షం, అమర్లపూడి రాము, ప్రభాకర్, భాస్కర్ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే మెచ్చా పర్యటన



పూజలు చేస్తున్న మెచ్చా, తదితరులు

ములకలపల్లి: మండలంలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆదివారం పర్యటించారు. మండలపరిధిలోని చౌటిగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న అంకమ్మతల్లి, నాగులమ్మ తల్లి, రాజగొడుగుల జాతర మహోత్సవంలో మెచ్చా పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేశారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మోనంపూడి అప్పారావు, మాజీ జెడ్పీటీసీ సున్నం నాగమణి, ఊకే రవి, కీసరి శ్రీను, తానం కృష్ణ తదితరుల పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం..

- ఎమ్మెల్యే ఆదినారాయణ



పోటీలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆదినారాయణ

ములకలపల్లి: క్రీడలతో మానసికోల్లాసం లభిస్తొందని, వ్యక్తుల మధ్య స్నేహ సంబంధాలు పెంపొందేందుకు ఆటలు దోహదపడతాయని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. మండలపరిధిలోని తాళ్లపాయ గ్రామంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి వాలీబాల్ పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... చిన్ననాటి నుండే క్రీడలపై మక్కువ పెంచకోవాలన్నారు. అనంతరం ములకలపల్లిలో చేపడుతున్న సెంట్రల్ లైటింగ్ పనులను పరిశీలించారు. త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం విద్యుత్ షాక్‌తో మృతి చెందిన పూసెగూడెంకు చెందిన యువకుడు కొర్సా అరవింద్ మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బత్తుల అంజి, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్‌రావు, మాజీ సర్పంచ్‌లు కారం సుధీర్, భూక్యా పత్తీలాల్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న సత్యనారాయణ

చర్ల: తెలంగాణా, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు కూడలిగా ఉన్న భద్రాచలంలో న్యాయకళాశాలను ఏర్పాటు చేయాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని రేగుంటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతంలో విద్యార్థులకు న్యాయ విద్య ఎంతో అవసరమని, దూర ప్రాంతాలకు వెళ్ల న్యాయ విద్యను అభ్యసించే స్థోమత లేకపోవడంతో గిరిజనులు, దళితులు, బడుగు బలహీన వర్గాల విద్యార్థులు న్యాయ విద్యకు దూరమవుతున్నారన్నారు. ఈ విషయమైన ఈ నెల 31న భద్రాచలంలోని ఐటీడీఏ ముందు నిర్వహించనున్న ఆందోళనకు ప్రతీ ఒక్కరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జీఎస్పీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్, నాయకులు సరెం సాంబశివరావు, ఇర్పా రాజు, సరెం రవీంద్ర, సరెం సూర్యనారాయణ, వెంకటేష్, రామకృష్ణ, శ్రీను, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రుణాలు మంజూరుచేయాలి



దుమ్ముగూడెంలో..



చర్లలో..

దుమ్ముగూడెం: మండలంలోని సున్నంబట్టి గ్రామంలో వాడబలిజ సేవా సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని గోదావరి నదిలో పడవలో వాడబలిజ జెండాను మండల అధ్యక్షుడు అర్జునరావు ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వాడ బలిజ సంక్షేమానికి ప్రభుత్వం మత్స్యకార సొసైటీ ద్వారా రుణాలు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తోట ప్రశాంత్, చర్ల మండల అధ్యక్షులు యర్రావుల ప్రేమ్, గౌరవరపు సాంబశివరావు, నాయకులు బొల్లె రాంబాబు, ఎనగంటి రమేష్, మోహన్‌రావు, లక్ష్మణ, బట్టి కృష్ణార్జునరావ్, బోడయ్య, వెంకటేష్, శ్రీను, కన్నయ్య, సురేష్, నాగేశ్వరరావు, పశువులేటి వెంకటేశ్వర్లు, ఎనగంటి రాము, పశువులేటి నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

చర్ల: వాడబలిజ సేవా సంఘం ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఆదివారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షుడు ఎర్రావుల ప్రేమ్ ఆధ్వర్యంలో మండలంలోని సీ కత్తిగూడెంలో నాయకులు చింతూరు వెంకట్రావు పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వాడ బలిజ కులస్తులను ప్రభుత్వం ఆదుకోవాలని, ఈ ప్రాంతంలో దశాబ్దాల కాలంగా జీవిస్తున్నప్పటికీ గిరిజనులకే అన్నీ అవకాశాలు కల్పిస్తున్నారు గానీ ఓడబలిజలను పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తోట ప్రశాంత్, నాయకులు పూజారి వెంకటేశ్వర్లు గొర్ల మధు, బద్ది శ్రీనివాస్, గగ్గూరి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్ ఏర్పాటుపై దృష్టి సారించాలి



మాట్లాడుతున్న వినీల్

దుమ్ముగూడెం: మండలంలోని సీతారామపురం గ్రామంలో సబ్‌స్టేషన్ నిర్మాణానికి అధికారులు దృష్టి సారించాలని మండల అధ్యక్షుడు వీరమాచనేని వినీల్ కోరారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గ్రామంలో సబ్‌స్టేషన్ నిర్మిస్తే నాణ్యమైన విద్యుత్ అందే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కలిగే అవసరం ఉందన్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులు దృష్టి సారించి ప్రజల శ్రేయస్సుకు ఈ విజ్ఞప్తిని పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు నటరాజ స్వామి, నాయకులు శీరపు అప్పలరెడ్డి, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టు నిర్మాణంపై కదలిక వచ్చేనా?

- రహదారి సక్రమంగా లేక తరచూ ప్రమాదాలు
- పట్టించుకోని పాలకులు, అధికారులు



తూరుబాక దగ్గర కల్వర్టు కుంగిపోవడంతో డైవర్షన్ దారిలో ప్రయాణిస్తున్న వాహనాలు

దుమ్ముగూడెం: మండలంలోని తూరుబాక గ్రామ శివారులో కల్వర్టు కుంగి ప్రధాన రహదారిపై రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యాన బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రహదారి దిగ్బంధంతో అధికారులు పనులపై హామీ ఇచ్చారు. గతపదినెలల క్రితం తూరుబాక గ్రామ శివారులో గల కల్వర్టు కుంగిపోయి ప్రమాదకరంగా మారింది. అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినప్పటికీ ఇప్పటివరకు ఐదుగురు వ్యక్తులు మృతి చెందగా పలువురు క్షతగాత్రులయ్యారు. రహదారిపై రాకపోకలకు ప్రత్యామ్నాయంగా డైవర్షన్ రోడ్డు నిర్మించిన అధికారులు చేతులు దూలుపుకున్నారు. నిత్యం వేల వాహనాలు ప్రయాణించే ఈ రహదారి మీద పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు ప్రజల నుంచి తీవ్రంగా వస్తున్నాయి. అమాయక గిరిజనులు ఉండే ఏజెన్సీ ప్రాంతమే కదా అనుకున్నారో అభివృద్ధికి అడిగే దిక్కే లేదనుకున్నారో కానీ ప్రభుత్వం పట్టించుకోవడం మానేసింది. ప్రజల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నా కనీసం మానవత్వంతో నైనా సమస్య పరిష్కారానికి ప్రయత్నించడం లేకపోవడం విస్మయం కలుగజేస్తోంది.

నిత్యం వేల వాహనాలు..

చర్ల-భద్రాచలం ప్రధాన రహదారి మీదుగా నిత్యం వేల సంఖ్యలో వాహనాలు ప్రయాణిస్తుంటాయి. ప్రముఖ పుణ్యక్షేత్రమైన పర్ణశాల శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయం, నర్సాపురం శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ చిన్న అరుణాచలం వంటి ప్రఖ్యాత గాంచిన ఆలయాలకు నిత్యం వేల సంఖ్యలో భక్తులు వాహనాల్లో తరలివస్తుంటారు. భద్రాచలం నుండి వాజేడు, పేరూరు, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్, దంతెవాడ జిల్లాల వరకు ఈ రహదారి గుండానే ప్రజలు తమ గమ్యస్థానాలకు చేరుకోవాల్సి ఉంది. అలాంటి రహదారిపై పాలకులు సీతకన్ను వేయడం విమర్శలకు తావిస్తుంది. కల్వర్టు కుంగిపోయి ప్రజలు మృత్యువాత పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. అంతేకాక భద్రాచలం-చర్ల ప్రధాన రహదారి అంతా గోతులమయంగా మారి నిత్యం ఎదో ఒక చోట ప్రమాదాలు జరిగి ప్రజలు మృత్యువాత పడటం, క్షతగాత్రులు అవ్వడం జరుగుతున్నా ప్రభుత్వంలో చలనం లేకపోవడం విస్మయం కలగజేస్తోంది.

తూతూమంత్రంగా మరమ్మతులు..

తూరుబాక బ్రిడ్జి నుంచి సీతారాంపురం వరకు భద్రాచలం-చర్ల ప్రధాన రోడ్డుపై తారు లేచిపోయి గోతులు పడి ప్రమాదకరంగా మారిన అధికారుల్లో చలనం లేదు. గతంలో తూతూమంత్రంగా మరమ్మతులు చేపట్టి చేతులు దులుపుకున్నారనే ఆరోపణలు ప్రజల నుండి వస్తున్నాయి. ఎక్కడెక్కడ మరమ్మతులు చేపట్టారో మళ్లీ అదే స్థలంలో రోడ్డు గుంతలుమయం కావడంతో వారు చేసిన పని నాణ్యతను తెలియజేస్తోందనే విమర్శలు సైతం వస్తున్నాయి. గోతులమయంగా రహదారి ఉండటంతో నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుని కొంత మంది ప్రాణాలు కోల్పోతుండగా మరికొంత మంది క్షతగాత్రులుగా మారడం నిత్యం చూస్తునే ఉన్నాం ఇప్పటికైన సంబంధిత శాఖ అధికారులు తూరుబాక దగ్గర కల్వర్టు నిర్మాణంతో పాటు గోతులమయంగా మారిన రహదారి నిర్మాణ పనులు వెంటే చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

కదలిక వచ్చేనా...

తూరుబాక దగ్గర కల్వర్టు కుంగి పది నెలలు గడుస్తున్నా ప్రభుత్వం, అధికారులు పట్టించుకోకపోవడంతో బీఆర్‌ఎస్ నేతలు రహదారి దిగ్బంధం కార్యక్రమం చేపట్టి నిరసన తెలియజేశారు. అధికారులు హామీతో ఆందోళన విరమించారు. కల్వర్టు నిర్మాణంపై ప్రకటన రాకపోతే మరోసారి దిగ్బంధం చేస్తామని బీఆర్‌ఎస్ నాయకులు తెలిపారు. సారి అధికారుల హామీతో భద్రాచలం-చర్ల రహదారి మరమ్మతులకు నోచుకోవడంతో పాటు తరుబాక దగ్గర కల్వర్టు నిర్మాణం జరుగుతుందని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

పనులు ప్రారంభించకపోతే దిగ్బంధం తప్పదు



అధికారుల సూచనతో రహదారి దిగ్బంధాన్ని విరమింపజేసాం. అధికారులు స్పందించకపోతే దఫాలుగా ఆందోళనలు ఉధృతం చేస్తాం. ప్రజాసమస్యల పరిష్కారం విషయంలో అధికారులు, పాలకులు పట్టించుకోకపోవడం దారుణం. ఇంకో ప్రాణం పోక ముందే కల్వర్టు నిర్మాణం చేపట్టి రహదారి మరమ్మతులు చేయాలి.

– కణితి రాముడు, బీఆర్‌ఎస్ మండల కన్వీనర్

నాణ్యతకు తిలోదకాలు

- నాసిరకంగా నిర్మాణ పనులు
- చేతులు దులుపుకుంటున్న కాంట్రాక్టర్లు





వాటర్‌ట్యాంక్ నిర్మాణానికి, పలు అభివృద్ధి పనుల వద్ద వినియోగిస్తున్న నాసిరకం కంకర



పెచ్చులూడుతున్న బీటీరోడ్డు

మణుగూరు టౌన్: గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి బాటపట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు మంజూరు చేస్తుంటే ప్రతిపాదిత పనుల కాంట్రాక్టులు దక్కించుకున్న కాంట్రాక్టర్లు టెండర్ వచ్చిందా పూర్తి చేశామా అన్నచందంగా పనులు చేస్తూ చేతులు దులుపుకుంటున్నారన్న విమర్శలున్నాయి.

నాసిరకం మెటీరియల్ వినియోగం....

మండలంలోని పగిడేరు, రామానుజవరం, చిక్కుడుగుంటతో పాటు, మున్సిపాలిటీలోని భగత్‌సింగ్ నగర్, శివలింగాపురంలలో జరుగుతున్న నిర్మాణాలకు నాసిరకం కంకర, ఇసుక వినియోగిస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. లోకల్ కంకరను పక్క జిల్లా నుంచి దిగుమతి చేసుకుంటున్నామని అధికారులను పక్కదారి పట్టిస్తున్నట్లు తెలుస్తోంది. ఓ కాంట్రాక్టర్ ఇటీవల రైల్వే ట్రాక్ నిర్మాణంలో పక్క మండలంలోని ఓ క్రషర్ నుంచి తెప్పించిన సుమారు 11 క్యూబిక్ మీటర్లు 60-70 ఎంఎం రాయిపై బీటీపీఎస్ అధికారులకు పలు ఫిర్యాదులు అందాయి. క్వాలిటీ కంట్రోల్ తనిఖీ పూర్తి నాసిరకంగా ఉండటంతో దానిని తిరిగి ఎగుమతి చేసి కాంట్రాక్ట్ రద్దు చేశారు. ఎటువంటి నిర్మాణాలకు పనికిరాని అనుమతి లేని అదే క్రషర్ల నుంచి మణుగూరు మండలంలో కోట్లా దిరూపాయల నిర్మాణాలకు కంకర తోలకాలు జరుపుతూ... కోట్లు వెచ్చించి నిర్మిస్తున్న నిర్మాణాల్లో యథేచ్ఛగా వాడటంతో ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

మూణ్నాళ్ల ముచ్చటగా బీటీ రోడ్డు...

పల్లెల అభివృద్ధికి చేపడుతున్న పనులు లోపభూయిష్టంగా ఉంటున్నాయి. పనులను పర్యవేక్షించాల్సిన అధికారులు మామూలుగా వదిలేస్తుండటంతో ప్రజాధనం దుర్వినియోగమై అవినీతి రాజ్యమేలుతోంది. మండలంలోని దమ్మక్కపేట పంచాయతీలోని గ్రామ శివారులో రూ.80 లక్షల ఐటీడీఏ నిధులతో 2ర్ నెలలో ఎ024 డిసెంబమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శంకుస్థాపన చేశారు. అధికారుల పర్యవేక్షణ లోపాన్ని ఆసరాగా చేసుకున్న కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించకుండా బీటీ రోడ్డు నిర్మిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. చిక్కుడుగుంట- పినపాక మండలంలోని రాయగూడెం బీటీ రోడ్డు మట్టి రోడ్డుపై తారు వేసి చేతులు దులుపుకుంటున్నారని తెలుస్తోంది. రోడ్డు పనులు ప్రారంభించిన తర్వాత చిప్స్ వినియోగం, రోలింగ్ పనుల్లో జరిగిన నిర్లక్ష్యం వల్లే తారు రోడ్డు వేసిన నాలుగు రోజులకే ఊడివస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. కానీ అధికారులు నిర్లక్ష్యం చేయడంతో ఇవేవీ పట్టించుకోకుండా తూతూ మంత్రంగా పనులు పూర్తి చేయడం వల్లే రోడ్డు వేసిన నాలుగు రోజులకే మట్టి కంకర తేలుతోందన్న ఆరోపణలు ఉన్నాయి. రోడ్డు నిర్మించి పక్షం రోజులు కాకముందే రోడ్డుపై కంకర మట్టి తేలడంతో గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నారు.